


నవభూమి
తెలంగాణ
అనుబంధం
22 మార్చి ,2025 శనివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


# రేవంత్‌తో హరీష్‌రావు భేటీ

**సీతాఫల్‌మండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్‌ను కలిసానన్న హరీశ్**

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం అసెంబ్లీలో మాజీమంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మారావు కలిశారు. అలాగే మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబ సమేతంగా సీఎం రేవంత్‌ను కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై హరీష్‌రావు చర్చించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. సీతాఫల్‌మండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్‌ను కలిశానని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీతాఫల్‌మండి కళాశాలకు రూ.32కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్థాంతరంగా ఆపేసిందని హరీష్‌రావు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల 'బడే భాయ్.. చోటే భాయ్ బంధం' అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి బయటపెట్టారని అన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు ఇవ్వకపోయినా.. తన ప్రసంగంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పల్లెత్తు మాట అనలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీకి తాము సమాన దూరంగా ఉంటామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీది తెలంగాణ ప్రజల పక్షమని తెలిపారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, కాంగ్రెస్ కంటే.. సభలో బీఆర్ఎస్‌ను ఎక్కువ టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిపై తాను మాట్లాడినంత గట్టిగా ఎవరూ మాట్లాడలేదని చెప్పారు. తాను రేవంత్ బట్టలు విప్పితే.. మహేశ్వర్‌రెడ్డి రేవంత్‌ను కవర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పిలిస్తే పోవటం లేదని డీఎంకే నేతల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెన్నైవెళ్తున్నారని తెలిపారు.దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై మెదట మాట్లాడిందే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి ఓ స్టాండ్ లేదు... క్లారిటీ లేదని హరీష్‌రావు విమర్శించారు.




**నాబార్డ్ చైర్మన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దారులకు శుభవార్త

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది.



కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డ బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు.

దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డ బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది.

ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది

# ఇది గట్టి బడ్జెట్టా... ఒట్టి బడ్జెట్టా

**❑ అసెంబ్లీలో సర్కార్‌పై హరీష్ ఫైర్**

**హైదరాబాద్, మార్చి 21:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. బడ్జెట్‌పై చర్చలో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ. శాసనసభకు బడ్జెట్ చాలా ముఖ్యమన్నారు. సభలో బడ్జెట్ ఆమోదం ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ప్రభుత్వానికి సహనశీలత, ఓపిక ఉండాలన్నారు. ప్రసంగం మధ్యలో మంత్రులు జోక్యం చేసుకోకుండా చూడాలని కోరారు. సభలో ఏం మాట్లాడాలో చెబితే అదే మాట్లాడతామన్నారు. ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశపెట్టింది ఇది గట్టి బడ్జెట్టా. ఒట్టి బడ్జెట్టా చెప్పాలన్నారు. గతేడాది బడ్జెట్‌ను సమీక్షించుకోవాల్సి ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అన్నారని.. ఎన్నికలకు ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఇవాళ ఎల్ఆర్ఎస్ కోసం ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.30వేల కోట్ల విలువైన భూములు అమ్మకానికి పెట్టారన్నారు. రుణమాఫీ రూ.31వేల కోట్లు సమీకరింపుకున్నట్లు గత బడ్జెట్‌లో చెప్పారన్నారు. ఎన్నికల ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారని.. ఎన్నికల తర్వాత వాగ్దానాలను ఏమార్చారని విమర్శించారు. గతంలో ఫార్మా సిటీకి భూములు సేకరిస్తే కాంగ్రెస్ నిరసనలు చేసిందని.. కాంగ్రెస్ వచ్చాక ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక వెనక్కి ఇచ్చేది పోయి మళ్లీ లాక్కుంటామని చెబుతున్నారన్నారు. ఫార్మా సిటీ పేరును ఫ్యూచర్ సిటీగా మార్చి తిరిగి భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. గతంలో నిర్థరక ఆస్తులు అమ్మితే ఎలా విక్రయిస్తారన్నారని అన్నారు. రుణమాఫీలో విఫలమైనవారు..తమ చిత్తశుద్ధిని శంకిస్తున్నారని గతంలో భట్టి చెప్పారని.. అయితే ఇవాళ చేతగానివారెవరు, మాట తప్పిందెవరు.. చిత్తశుద్ధిలేని వారెవరో తేలిపోయిందని మాజీ మంత్రి వెల్లడించారు. ఈసారి బడ్జెట్‌లో కౌలు రైతుల ప్రస్తావనే లేదన్నారు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ పెంచినట్లు చెప్పారని.. కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కి పెంచినట్లు చెప్పారన్నారు. రూ.20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. రైతు బంధు కింద ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైందని ప్రశ్నించారు. గత బడ్జెట్‌లో పథకం కింద రైతుబంధు నిధులు ఇస్తామని చెప్పారని.. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారని.. కౌలు రైతులను రైతులే చూసుకోవాలని చెబుతున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారన్నారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇళ్లు కాదు కదా.. 4 ఇళ్లు



కూడా కట్టలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలు ఇళ్లు కట్టుకుంటే రూ.6 లక్షలు ఇస్తామని గొప్పగా చెప్పారని.. ఈసారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైందని ఎద్దేవా చేశారు. దళిత, గిరిజనులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో వాహనాల అమ్మకాలు జోరుగా జరిగాయన్నారు. తెలంగాణలో వాహనాల విక్రయాలు పడిపోయాయని తెలిపారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ అని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారని.. సీఎం ప్రచారంతో తెలంగాణకు పెట్టుబడులు ఆగిపోయాయంటూ హరీష్ రావు ఫైర్ అయ్యారు. గతంలో దివాళా తీసింది రాష్ట్రం కాదని.. తమరి ఆలోచనా విధానమన్నారు. కాంగ్రెస్ విధానాలు, పరిపాలనలో దివాళాతనం కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాళా తీయలేదని గమనించాలన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ఆవిరయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారని తెలిపారు. లక్షలోపు మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారన్నారు. ప్రధాన ప్రతిపక్షం సూచనలు తీసుకుంటే ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. 2014లో రూ.62వేల కోట్ల నుంచి 2023 నాటికి రూ.2.31 లక్షల కోట్లకు పెంచామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఆదాయం 4 రెట్లు పెంచామని చెప్పుకొచ్చారు. ఆదాయ వనరుల వృద్ధిలో తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలిపామన్నారు. బీఆర్ఎస్ కృషితో తెలంగాణలో సాగు విస్తీర్ణం వృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ అసమర్థతతో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్న పరిస్థితి అని అన్నారు. చేతి గుర్తు చేతకాని పాలనలో రైతు మళ్లీ అప్పు కోసం చేయి చాచాల్సి వస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. సంపూర్ణ రుణమాఫీ కోసం రూ.49,500 కోట్లు కావాలని మాజీ మంత్రి అన్నారు.'అందినకాడికి అప్పులు చేసుడు, విచ్చలవిడిగా భూములు అమ్ముడు. ఇదే రేవంత్ మార్కు పాలన. తన పరిపాలన నెగిటివ్ ఎఫెక్ట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు తగ్గిపోతుంటే తన వైఫల్యాన్ని కప్పిపుచ్చడానికి సీఎం ఈ మధ్య కొత్త వాదన షురూ చేసిండు. దేశమంతా ఆర్థిక మాంద్యం ఉంది, అందుకే ఆదాయం తగ్గిందని సెలవిస్తున్నాడు

## సిఐటియు నాయకులు అరెస్టు చేసిన పోలీసులు

### ఉద్యమాన్ని ఆపలేరన్న, సిఐటియు మండల నాయకులు జక్కుల ఆశన్న




**వీపనగండ్ల మార్చి 22 నవభూమి-** బిల్డింగ్ నిర్మాణ కార్మికుల సమస్యల పైన పోరాటం చేయడానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీపనగండ్ల మండల సిఐటియు నాయకులు జక్కుల ఆశన్న మాట్లాడుతూ ,, శాంతియుతంగా బిల్డింగ్ కార్మికుల సమస్యల పైన ఉద్యమించడానికి వెళ్తున్న అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల కుటుంబంలో చదువుతున్న వారి పిల్లలకు స్కాలర్షిప్ మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న 11 లక్షల రూపాయలు లేబర్ ఇన్సూరెన్సు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మా డిమాండ్లను అమలు చేయకపోతే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మరోసారి లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో వెంకటేష్ గౌడ్, రామన్ గౌడ్, లక్ష్మణ్, బత్తుల రాముడు, దయ్యపు రఘు తదితర కార్యకర్తలు ఉన్నారు

## తొలి రోజు ఎనిమిది మంది విద్యార్థులు గైర్హాజరు



**పరిగి,మార్చి 21( నవభూమి )** దోమ మండలం కేంద్రంలో తొలి రోజు జరిగిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు దోమ మండల ఎంఈఓ వెంకట్ తెలిపారు.మండల పరిధిలోని రెండు పరీక్షా కేంద్రాలలో 452 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా,444 మంది విద్యార్థులు హాజరైనట్లు 8 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ తెలిపారు.ప్రతీ విద్యార్థిని క్షుణ్ణంగా చెక్ చేసి పరీక్ష హాల్లోకి అనుమతి ఇచ్చామని ఎంఈఓ వెంకట్ తెలిపారు.

## తెలంగాణ గణిత ఫోరమ్ డైరీని ఆవిష్కరించిన డీఈఓ



**మహబూబాబాద్ టౌన్ మార్చి 21, నవభూమి:** తెలంగాణ గణిత ఫోరమ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా 2025-26 సంవత్సర డైరీను టీఎంఎఫ్ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ డైరీ ప్రతి గణిత ఉపాధ్యాయుడు ప్రతి కాన్సెప్ట్‌కి ఉపయోగపడేలా రూపొందించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి రాజేశ్వర్, టీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాడూరు మాధవాచారి, కోశాధికారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కాసం శ్రీనివాసరావు, కొరవి మండల ప్రధాన కార్యదర్శి గుండోజు నరసింహ చారి పాల్గొన్నారు

## వనపర్తి నుండి నేపాల్‌కు బైక్ రైడ్‌తో బయల్దేరి వెళ్లి తిరిగి వచ్చిన

# సత్తూరి మహేష్ గౌడ్‌కు స్వాగతం పలికిన గ్రామస్తులు

- బైక్ నడిపే వ్యక్తులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి, ప్రాణాలు కాపాడుకోవాలని నినాదంతో బైక్ రైడ్ కొనసాగించానని అన్నారు
- సత్తూరి మహేష్ గౌడ్





**వీపనగండ్ల మార్చి 22 నవభూమి-** పానుగల్ మండలం బహుదూర్ గూడెం గ్రామానికి చెందిన సత్తూరి మహేష్ గౌడ్ ఫిబ్రవరి 7న వనపర్తి నుండి నేపాల్ కు బైక్ రైడ్ తో బయల్దేరి వెళ్లి, విజయవంతంగా రైడు పూర్తిచేసుకుని మార్చి 20న తిరిగి గ్రామానికి చేరుకోవడంతో గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి అభినందించారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ,,, భవిష్యత్తులో ఇంటర్నేషనల్ బైక్ రైడర్ గా మారడమే తన లక్ష్యమని అన్నారు. వనపర్తి టు నేపాల్ బైక్ రైడ్ ను బైక్ నడిపే వ్యక్తులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి, ప్రాణాలు కాపాడుకోవాలని నినాదంతో రైడ్ కొనసాగించానని అన్నారు. ఇంతకుముందు ప్రపంచంలో ఎత్తాయినా, ప్రమాదంతో కూడుకున్న రోడ్ లాడాఖ్ రైడ్ మరియు కాశ్మీర్ టు కన్యాకుమారి, బైక్ రైడ్ విజయవంతంగా పూర్తిచేసాడు , ఈ బైక్ రైడ్ చేయడం సాహసంతో కూడినది అయినప్పటికీ, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా వాటన్నిటిని భరిస్తూ దేశం గర్వించదగ్గ బైక్ రైడర్ కావడమే లక్ష్యంగా ముందుకెళ్తానని అన్నారు. గ్రామస్తులు మహేష్ గౌడ్ కి ఘనంగా బాణ సంచతో స్వాగతం పలుకుతూ అభినందనలు తెలియజేస్తు, మహేష్ గౌడ్ కు ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వాలు రాజకీయ నాయకులు ముందుకు రావాలని అన్నారు. స్వాగతం పలికిన గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఐక్యమత్యమే మహాబలం - లేతకుల రంగారెడ్డి

- రంజాన్ ఉపవాసకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి మార్చి 21 (నవభూమి):** రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస దిక్ష లు సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ - ఇ - ఇఫ్తార్"లి ఏర్పాటు చేసిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమన్ని ప్రారంభించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్‌లి, తాజా మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధులు లిగజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,గబ్బేట యాకయ్య స్థానిక నాయకులు దేశబోయిన ఉపేందర్, కొమ్ము రాజు, నేరెళ్ల మహేష్, షేరజ్ పాషా, ఆశిక్ మౌలి సాబ్ యూసుఫ్ షన్ను రఫీ,, పూస కుమార్, నేరెళ్ల రాములు, కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు ఇల్లెందు పట్టణ కార్యదర్శిగా

# అబ్బూరి సునీల్ ఏకగ్రీవ నియామకం



**ఇల్లెందు మార్చి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలోని ఇల్లెందు మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, ప్రధాన కార్యదర్శి మద్దేటి జయ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇల్లెందు పట్టణ కమిటీని జిల్లా అధ్యక్షులు ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షులుగా వేమూరి సాల్మన్ రాజ్, ఉపాధ్యక్షులుగా కమలాకర్, సెక్రెటరీగా అబ్బూరి సునీల్, జాయింట్ సెక్రెటరీగా మంద శ్యాము, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కమటం చంద్రకళ, సిహెచ్ రామకృష్ణ, వీరబత్తుల నవీన్, గండమల్ల రామకృష్ణ, ముసుగుల రాకే ష్, వేమూరి రాజు, ఆనంద్ మేదరి, రాజేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో మాలల సమస్యలపై పోరాటటమే కాక బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు సంద ప్రవీణ్, గుర్రం బిక్షపతి, జ్ఞాన సుందర్, దామల్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ ఆర్థిక సహాయం



**చేగుంట, మార్చి 21, నవభూమి:** చెగుంట మండల కేంద్రమైన చేగుంటలో మృతి చెందిన బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ బియ్యం ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. చేగుంట పట్టణానికి చెందిన సఫాయి కార్మికుడు ఎర్ర రమేష్ అనారోగ్యంతో మృతి చెందగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి 50కిలోల బియ్యంను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, భాస్కర్, అమరానాథ్, జనార్ధన్ గౌడ్, శ్రీను తదితరులున్నారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచా అమృతాభిషేకం



**పాల్వంచ టౌన్ మార్చి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము ( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి పంచా అమృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో దేవస్థాన అర్చకులు భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయములోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం,పంచ హారతులు, నివేదన, నీరాజన, మంత్రపుష్పం, తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈనెల 28న ఆలయంలో రుద్ర హెూమం, మాస శివరాత్రి సందర్భంగా శుక్రవారం రుద్ర హెూమం స్వామి వారి కళ్యాణం ఆలయ ఆవరణంలో యాగశాలలో అత్యంత వైభవంగా, నిర్వహించనున్నారు.

# రోడ్డు ప్రమాదంలో అడపా పుష్పావతి మృతి

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 21 :** రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన అడపా పుష్పావతి(50) శుక్రవారం మృతి చెందారు. అడపా రాజేంద్రప్రసాద్, పుష్పావతిలు కారులో అశ్వారావుపేట వెళ్లి వస్తుండగా మండలంలోని బేతుపల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఇరువురిని 108లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పుష్పావతి అప్పటికే మృతి చెందారు. మృతురాలి కుమార్తె హర్షిణి వివాహం గత శనివారం జరిగింది. పెళ్లింట విషాదం నెలకొంది.పుష్పావతి పార్థివ దేహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి

# యువత కీలకపాత్ర పోషించారు

- ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**రాయపర్తి మార్చి 21( నవభూమి ):** రాపయర్తి మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,యువ నాయకులకు దిశా నిర్దేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం యువత కీలకపాత్ర పోషించారని, సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని,అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిలి దృష్టికి తీసుకురావాలని తెలిపారు, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వం విష ప్రచారాలు చేస్తున్న వారి విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు తీసుకపోవాలని కోరారు, రానున్న స్థానిక ఎన్నికలలో, యువతకు





తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ శక్తి, పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం అని తెలిపారు. ఝాన్సీ రెడ్డి వెంట బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, పట్టణ యువత అధ్యక్షులు పీరని ప్రవీణ్ మరియు మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

# రైతు కంట నీరు ఆగాలంటే పంట చేలలోకి నీరు చేరాలి

- రెంటాల గోవర్ధన్ రెడ్డి
- రాగన్న గూడెం మాటకు రిజర్వాయర్ నుండి నీటిని అందింపజేసిన యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి
- నీటి సరఫరా పట్ల హర్ష భవన్ వ్యక్తం చేస్తున్న మండల వివిధ గ్రామాల రైతులు

**రాయపర్తి మార్చి 21 (నవభూమి):** రాయపర్తి మండలంలో గల వనమూరి మాటుకు మైలారం,రిజర్వాయర్ నుండి నీటి విడుదల, దాదాపు 400 ఎకరాలకు , నీటిని విడుదల చేసిన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు నీటిని గురువారం అనగా 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయడం జరిగింది ఆయకట్టు గ్రామాలు అనగా రాగన్న గూడెం పెరికేడు, పానిస్తాండా ,గట్టి కళ్ళు, కొండాపురం ,కుందూరు సోమవారం ,గుర్తురు , మరియు వివిధ గ్రామాల ఆయకట్టు రైతులు నీటి





విడుదలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా రాగన్న గూడెం రైతు రెంటాల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నీటి కొరత వల్ల పంటలు పండించక ఇబ్బంది పడుతుంటే రైతు సంతోషమే ప్రజా సంక్షేమం అని భావించి రైతు కంట నీరు ఆగాలంటే పంటచేర్లోకి నీరు రావాలని ఉద్దేశంతోటి మాటకు నీరును రిజర్వాయర్ నుండి వదిలింప చేసినటువంటి ఎమ్మెల్యే మరియు యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాగన్న గూడెం రైతులు రేంటాల గోవర్ధన్ రెడ్డి సరికొండ కృష్ణారెడ్డి తీగల సాయిలు బండి కుమార్ ఘటికల్లు రైతులు కాశీనాథం షాపురం సాయిలు మరికొండాపురం రైతులు అశోక్ కుమార్ రాజన్న గూడెం రైతు లు కంది వీరయ్య గోపు యాకయ్య కంది రవీందర్ తదితరులు హర్ష భావం వ్యక్తం చేశారు

# సీతారామచంద్రస్వామి పట్టాభిషేక మహెూత్సవాలు

- చేపట్టవలసిన కార్యాచరణ పై డివిజన్ స్థాయి సమావేశం
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి
- ఆర్టీవో దామోదర్ రావు

**భద్రాచలం మార్చి 21 నవభూమి ప్రతినిధి:** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు మహా పట్టాభిషేకం మహెూత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమకు అప్పగించిన పనులను ఈనెల 31 వరకు సంబంధిత అధికారులు దిగ్విజయంగా పూర్తి చేసి తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో వచ్చేనెల 6, 7 తేదీలలో జరిగే శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహెూత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంబంధిత అధికారులతో డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అధికారులకు ఆదేశించిన మేరకు కళ్యాణ జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణ మండపాన్ని 24 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తుల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు అన్నారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా ప్రత్యేక అధికారులు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేట్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించడం జరిగిందని అదేవిధంగా ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని అన్నారు.